## శాఖాపూర్‌లో గర్భిణీలకు శ్రీమంతాలు



**పెబ్బేరు, నవంబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వైశాఖాపూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ రమాదేవి మాట్లాడుతూ అందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ గర్భిణీ స్త్రీలు ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకొని కడుపులో పెరగబోయే బిడ్డకు పౌష్టికాహారం అందించే విధంగా ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తుంది కావున అంగన్వాడీ సెంటర్లో గర్భిణీలకు అందించే పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఏఎన్ఎం దీవెనమ్మ, ఆశా కార్యకర్తలు భారతి, సుకన్య, గర్భిణీ స్త్రీలు మమత, పల్లవి పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్



# వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

## మంచినీటిశుద్ధి కేంద్రం ప్రారంభం



**కల్వకుర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త :** కల్వకుర్తి పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. కల్వకుర్తి పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాలలో రూ.1, 50లక్షలతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు దాహం తీర్చడానికి నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థినులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సెక్రటరి తిరుపతి, ప్రిన్సిపాల్ సరిత, ఏజీఓ కరుణాకర్‌రెడ్డి, వార్డెన్ రాధిక, తర్నికల్ ఎంపీ టీసీ పవన్‌కుమార్‌రెడ్డి, నాయకులు నిజామొద్దీన్, బాల్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, శ్రీపతిరాజు, గణేష్, రమేష్‌నాయక్, హసన్, జగన్, షఫీ, రమేష్, శేఖర్, కొండల్, రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

## కోటిలింగేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు

**కొత్తకోట, నవంబర్ 14, ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయిపల్లి స్టేజీ దగ్గర గల కోటిలింగేశ్వర దత్త దేవస్థానమునకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీకోటిలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు చేసుకొని అర్చకులకు దీపదానాలు, సాలగ్రామ దానం చేసుకొన్నారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గోపాల్‌పేట జడ్పీటీసీ భార్గవి కోటేశ్వర రెడ్డి శ్రీకోటిలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని అభిషేకం దీపదానాలు చేశారు.

## ఆర్టీసీ ప్రయాణమే సురక్షితం కళాజాత బృందంచే అవగాహన



**ఖిల్లాఘణపురం, నవంబర్ 14, ప్రభాతవార్త :** టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు వనపర్తి డిపో మేనేజర్ పరమేశ్వరి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి ప్రయాణికులు గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రైవేటు బస్సులకు ధీటుగా టీఎస్ ఆర్టీసీ బస్సు సేవలను అందిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని గుర్తు చేశారు. బడికి వెళ్లే విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని అన్నారు. ఆర్టీసీ బస్సులు లాభాల బాటలో పయనించాలంటే ప్రయాణికులు సహకరించాలని అన్నారు. ఆర్టీసీ అందిస్తున్న సేవలను ప్రజలకు వివరించారు. ఆర్టీసీ సంస్థ ఉద్యోగుల కళాజాత బృందం ఆటపాట ప్రయాణికులను అలరించాయి. ఆర్టీసీ వనపర్తి డిపో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, రాజశేఖర్, మండల తెరాస అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, నాయకులు భూమయ్య, బీజేపీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, సామాజిక కార్యకర్త గోపి, బస్‌పాస్ సెక్షన్ వెంకటేష్ పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఇటిక్యాల, నవంబర్ 14, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు మండల కేంద్రం పంచాయితీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు శివన్న డిమాండ్ చేశారు. 2రోజుల క్రితం గట్టు గ్రామ పంచాయితీలో పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తున్న శ్రీధర్ రెడ్డి పై సర్పంచ్ అనేచరులు దాడి చేశారని అలాంటి వారిపై జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలో మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులు ఎంపీడీఓ రాఘవ, ఎంపీఓ భాస్కర్ లకు కార్యదర్శి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించేలా అధికారులు చూడాలని వినతిపత్రంలో వివరించారు. అంతేకాక సర్పంచ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని శిక్షించాలని అలాగే సర్పంచ్ ను సస్పెండ్ చేసే వరకు జిల్లా పంచాయితీ కార్యదర్శి ల సంఘం పోరాడుతుందని అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు శివన్న, కార్యదర్శులు నాగరాజు,సరస్వతీ, దిలీప్ కుమార్ రెడ్డి, మహిళా పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

**ఖిల్లాఘణపురం, నవంబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సోమవారం ఎంపీపీ కృష్ణా నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి తెలిపారు. సింగిల్‌విండో ఆధ్వర్యంలో మండల పరిధిలోని సోళీపూర్, వెంకటంపల్లి ఐకేపీ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి, షాపూర్, గట్టుకాడిపల్లి, ఆగారం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతు ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. వరి ధాన్యంలో తాలు లేకుండా తేమశాతాన్ని పరిశీలించి కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యానాయక్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, మండల తెరాస అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, సర్పంచులు పద్మశ్రీ బాలీశ్వర్ రెడ్డి, అరుణాదేవి, సురేందర్ రెడి, రామ్‌రెడ్డి, బాల ఆంజనేయులు గౌడ్, దేవేందర్, శేఖర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ క్యామ రాజు, మండల కోఆప్షన్ మెంబర్ కరీం, సింగిల్‌విండో డైరక్టర్లు శేఖర్ రెడ్డి, కృష్ణయ్య, వాలియా నాయక్, ఏపీఎం నాగమణి, టీఆర్ఎస్ నాయకులు, తెరాస నాయకులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## నర్సరీలో మొక్కల పెంపకంపై శిక్షణ



మొక్కల పెంపకం పై శిక్షణ ఇస్తున్న అధికారులు

**ఖిల్లాఘణపురం, నవంబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సోళీపూర్ గ్రామం నర్సరీ కేంద్రంలో నర్సరీలలో మొక్కల పెంపకంపై ఎంపీడీఓ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. నర్సరీలో మొక్కలను పెంచడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మొక్కలు పెరగడానికి అనువైన మట్టిని సేకరించి నాణ్యమైన ఇసుకతో అనుసంధానం చేసి కవర్లో బెడ్లునింపి మొక్కకు పూర్తి పోషక విలువలు అందేలా కవర్ బెడ్ లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల ఆకాంక్ష మేరకు మొక్కలను సిద్ధంగా ఉంచాలని అన్నారు. హరితహారం కార్యక్రమంలో ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మొక్కలు ఏపుగా పెరిగేలా ప్రతి నిత్యం నీరుపోసి మొక్కల ఎదుగుదలకు వన సేవకులు కృషి చేయాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మశ్రీ బాలీశ్వర్ రెడ్డి, ఎంపీఓ రాజు, ఏపీఓ సత్యనారయణ, ఫారెస్ట్ అధికారి భాస్కరాచారి, బీట్ అధికారి నాగేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి
### - మున్సిపల్ కార్యాలయం ముందు రజకులు ధర్నా



ధర్నా చేస్తున్న రజక సంక్షేమ సంఘం నాయకులు

**అమరచింత, నవంబర్ 14, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం ఏర్పాటు చేయాలని రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అమరచింత మున్సిపల్ కార్యలయం ముందు రజకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు చాకలి డ్రైవర్ శ్రీనివాసులు, రజక సంక్షేమ సంఘం సలహాదారులు కోరి శ్రీనివాసులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు కోసం మున్సిపల్ అధికారులకు చాలా సార్లు వినతిపత్రాలు అందజేసిన మున్సిపల్ అధికారులు కాలయాపన చేస్తున్నారని మున్సిపల్ అధికారులు చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వీడి వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని లేనిచో రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకుంటామని వారు మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంక్షేమ సంఘం నాయకులు సవరన్న, చిన్న రాజ, కోరి బలరాం, జన్ను రాములు, స్వామి, అల్లేష్, ఎంకమ్మ, దేవమ్మ, రాజమ్మ, ఐల మ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు



బాలలదినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**వనపర్తి టౌన్, నవంబర్ 14, ప్రభాతవార్త :** వనపర్తి పట్టణ స్థానిక లలిత స్థానిక లలిత పబ్లిక్ హైస్కూల్‌లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కరస్పాండ్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తగు సచనలు చేశారు. బాలల హక్కుల గురించి తెలియజేస్తూ బాలలు తమ యొక్క విధి నిర్వహణను సక్రమంగా నిర్వహించి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకురావాలని నేటి బాలలే రేపటి పౌరులని దేశానికి భవిష్యత్తు అని ఆయన తెలిపారు. నెహ్రూ ఒక ఉన్నత కుటుంబంలో జన్మించినటువంటి వాడని, బాలలు అంటే తనకు చాలా మక్కువని కావున అతని జన్మదినాన్ని బాలల జయంతిగా జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, పుష్ప, ప్రశాంతి, లలిత, వరలక్ష్మీ, దుర్గా పాల్గొన్నారు.

**అమరచింత :** అమరచింత పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మెన్ సయ్యద్ కలాం పాష మాట్లాడుతూ భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చాలా సందర్భాలలో నేటి బాలలే రేపటి పౌరుల అని బాలల పట్ల ప్రేమ అనురాగాలు చూపేవారని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని క్రమశిక్షణ భావంతో విద్యాబుద్ధులు నేర్పి దేశం కోసం ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని బాలల దినోత్సవం సందర్భంగా బాలలకు అభినందనలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మంచి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రదానోపాధ్యాయులు బలరాముడు స్వామి,సీఆర్పీ స్వామి, పీఈటీ ఉపాధ్యాయులు మధు పాల్గొన్నారు.

**పెబ్బేరు :** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పెబ్బేరు మున్సిపాలిటీలోని మాంటిసోరి ప్లే స్కూల్‌లో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవంతో పాటు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో కలెక్టర్‌గా ప్రియాంక, డీఈఓ గా రూప, ఎంఈఓ గా స్నేహ, పాఠశాల ప్రిన్సిపల్‌గా శివప్రసాద్ నూతన ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కరెస్పాండెంట్ రాజుగౌడ్ మాట్లాడు తూ నేటి బాలలే రేపటి పౌరులు అని తెలి యజేస్తూ నెహ్రూకి చిన్న పిల్లలంటే ఇష్టం ఎందుకంటే ఈ దేశ భవిష్యత్తు విద్యార్థులు మాత్రమే మారుస్తారని నెహ్రూ మాటలను గుర్తు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

**నారాయణపేట ప్రతినిధి :** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అక్షర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి, ధర్మరాజు ముఖ్య అతిథిలుగా మక్తల్ ఎస్సై పర్వతాలు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు పిల్లల భవిష్యత్ దేశం యొక్క భవిష్యత్ అని లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి విజయం సాధించి తల్లిదండ్రులకు పుట్టిన నేలకు మంచి పేరు తీసుకురావాలని చిన్నారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా జనరల్ సెక్రటరీ అంజయ్య ఆచారి, మక్తల్ ప్రైవేటు అసోసియేషన్ ప్రెసిడెంట్ కర్ణెస్వామి, పాఠశాల అడ్వైజర్ భాస్కర్, ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రు లు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్ :** నవంబర్ 14 ప్రభాతవార్త: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని అనూస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు వికసించిన పుష్పాలుగా అందంగా ముస్తాబై చిన్నారులు స్వాతంత్ర్య పోరాట నాయకుల వేశాధారణలో మా కళ్లకు కట్టినట్లుగా నెహ్రూ వేశాధారణలో పాఠశాలను అలరింపజేశారు. పాఠశాల కరెస్పాండెంట్ అరుణవెంగళ్ రెడ్డి నెహ్రూ జీవి విషయాలను చిన్నారులు జీవితంలో ఎలా మెలగాలో చక్కగా వివరించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో చిన్నారులకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, చిన్నారులు ఉన్నారు.

**వనపర్తి ప్రతినిధి :** పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు సత్ప్రవర్తన, క్రమశిక్షణ కలిగి ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచించారు. సోమవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం-మహిళా,శిశు, దివ్యాంగుల, వయోవృద్ధులు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని చిల్డ్రన్స్ హోమ్స్ విద్యార్థులతో ఆమె సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని చిన్నారులకు సత్ప్రవర్తన మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని ఆమె సూచించారు. ఆట పాటలతో పాటు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని ఆమె తెలిపారు. అంతకుముందు భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా చిల్డ్రన్స్ హోమ్ లోని నెహ్రూ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్, జిల్లా సంక్షేమ అధికారి పుష్పలత, చిల్డ్రన్ హోమ్ సిబ్బంది, పాల్గొన్నారు.

**ఇటిక్యాల :** బాల్య జీవితం చాలా విలువైనదని మళ్లీ మళ్లీ రావాలనుకునేది బాల్య జీవితమని ఏకశిల ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి గుర్తు చేశారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల ఏకశిల ఇంటర్నేషనల్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులకు విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠశాల తరగతి గదులలో తోటి విద్యార్థులకు విద్యను భోదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి

### - జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదువుల్లో రాణించి, ఉన్నత శిఖరాలు చేరాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచించారు. సోమవారం పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామ పంచాయితీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం కార్యక్రమానికి జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డితో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు దాతలు ముందుకు రావాలని ఆమె తెలిపారు. వివిధ దశలలో సహకరిస్తున్న వారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల మన ఊరు మన బడిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, వనపర్తి జిల్లా నుండి ప్రారంభించారని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తోడ్పాటు అందించడం జరిగిందని ఆమె అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం బోధన తప్పనిసరి చేసిందని, ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. నీట్, ఎంసెట్ పరీక్షల ద్వారా విద్యార్థులకు తమ నైపుణ్యాలను ప్రదర్శించాలని ఆమె తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం భుజించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురుకుల పాఠశాలల్లో మంచి ఫలితాలు వస్తున్నాయని, ప్రతి ఒక్కరు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆమె సూచించారు. అంతకు ముందు బాలల దినోత్సవం సందర్భంగా మనిగిల్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ గదిని జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి తో కలిసి ఆమె ప్రారంభించారు. రూ.2లక్షలతో కంప్యూటర్‌లను అందించిన ఎన్ఆర్ఐ బాలిరెడ్డి తండ్రిని ఆమె సన్మానించారు. విద్యార్థులందరికి కలెక్టర్ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, ఎంపీడీఓ, ఎంపీపీ మేఘారెడ్డి,, జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఇష్టారాజ్యంగా కౌన్సిల్ తీర్మానాలు..!

### - అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్



వృధాగా పడి ఉన్న వాహనాలకు పూజలు చేస్తున్న అఖిపక్ష నాయకులు

**వనపర్తి టౌన్, నవంబర్ 14, ప్రభాతవార్త :** సోమవారం మున్సిపాలిటీ దగ్గర పదికి పైగా ఉన్న ర్యాలీ ఆటోలు, వాటర్ ట్యాంకర్లు, వైకుంఠ రథం తెచ్చిన నాటి నుండి మున్సిపాలిటీ దగ్గర పెట్టుకొని వాడుకలోకి తేకుండా, అలాగే సంవత్సరం కింద తెచ్చిన స్వీపింగ్ మిషన్ వృధాగా ఆపివేయడంతో తుప్పుపట్టి ప్రజాధనం వృధా వైనం చూసి అఖిలపక్ష ఐక్యవేదిక వాటికి పూజలు చేసి టెంకాయ కొట్టి ప్రజా సొమ్ము వృధా చేస్తున్న వారికి సక్రమంగా పెట్టమని భగవంతుని ప్రార్థించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఈ మధ్యన చెత్త సేకరణ ప్రైవేటు వారికి అప్పగించాలని తీర్మానం చేశారు. అయితే ఈ మధ్యనే 10కి పైగా ఆటో ట్రాలీలు, ట్రాక్టర్లు ఎందుకు తెచ్చారని ప్రజల సొమ్మును ఎందుకు ఎలా వృధా చేస్తున్నారని, మిషన్ల కొరకు ఇంతకుముందు రోడ్డు వెడల్పు కార్యక్రమాలు ఉన్నా కూడా స్వీపింగ్ మిషన్ తెచ్చారని ఇప్పుడు ఆటో ట్రాలీలు ట్రాక్టరు ఎందుకు తెచ్చారని అయినా కూడా మళ్లీ ప్రైవేటు వారికి చెత్తసేకరణ ఎలా ఇస్తారని ప్రజలందరు ఖండించదగ్గ విషయమని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కాడా లేనివిధంగా ప్రైవేటు వారికి చెత్త సేకరణ ఇవ్వడం విడ్డూరం అని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడాలేని విధంగా మరలా టాక్స్ 150 నుంచి తమ నైజం బైట పెట్టుకున్నారని తాము తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మాజీ కౌన్సిలర్ నాగేశ్వర్, వైఎస్ఆర్టీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సమాజ్‌వాద్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జానపేట రాములు, పాన్‌గల్ మండల టీడీపీ అధ్యక్షుడు పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, కాంగ్రెస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, బీజేపీ నాయకులు సూతూరు రాము, సీపీఐ నాయకులు రమేష్, అడ్వకేట్ ఆంజనేయులు, బొల్లారం రాములు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 14, ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలించి జాప్యం లేకుండా త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. పెన్షన్ లకు సంబందించిన 5దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబందించి 26 దరఖాస్తులు మొత్తం 31 దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## పేదలకు అందుబాటులో వైద్య సేవలు

**వెల్దండ, నవంబర్ 14, ప్రభాతవార్త :** వెల్దండ మండల కేంద్రంలోని యెన్నమ్స్ ఆసుపత్రిలో పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు ఉండటం అభినందనీయమని ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు అన్నారు. ప్రపంచ డయాబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్,టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆసుపత్రి చైర్మన్ యెన్నం హరికాంత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జాతీయ రహదారిపై అత్యంత ఆధునీకరణ వసతులతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్, వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, నాయకులు అంజన్‌రెడ్డి, మదన్‌గౌడ్, శ్రీనివాస్, నవీన్, వెంకటేష్, కిషన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కుల వృత్తులకు అధిక ప్రాధాన్యత

**వెల్దండ, నవంబర్ 14, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యతనిస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలో సోమవారం అన్మాస్‌కుంటలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎంపీపీ విజయజైపాల్‌నాయక్‌లతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్మాస్‌కుంటలో ప్రభుత్వం అందించిన చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ బడ్జెట్‌లో కుల వృత్తులకు అధిక ప్రాధాన్యత నిస్తూ నిధులు కేటాయిస్తున్నారన్నారు. చేప పిల్లల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ముదిరాజ్‌లకు సూచించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, టీఆర్ఎస్ పార్టీ నాయకులు అలీ, కాదూరాం, వెంకటయ్య, ఆనంద్, మల్లయ్య, వెంకటేష్, దేవేందర్, శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.



చేప పిల్లలను వదులుతున్న దృశ్యం


శ్రీవిద్య పాఠశాలలో బాలల దినోత్సవం జరుపుకుంటున్న విద్యార్థులు

## ఘనంగా బాలల దినోత్సవం

**పాపన్నపేట, నవంబరు 14, ప్రభాతవార్త:** భారతదేశ తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నెహ్రూ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. విద్యార్థులు రంగు రంగు దుస్తులతో అందంగా ముస్తాబై రావడంతో పాఠశాలల్లో పండగ వాతావరణం కానవచ్చింది. పాపన్నపేటలోని శ్రీ విద్య పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషాధారణతో చూపరులను కనువిందు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత


విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్14 ప్రభాతవార్త:** బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం వాసవీ వనితా క్లబ్ అధ్యక్షురాలు శిర్న శారద స్థానిక జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి పిల్లలకు బిస్కెట్స్, బహుమతులు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వాసవి వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలు

**-యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దర్జి రాజు**


విద్యార్థులకు బిస్కెట్లు, చాకెట్లను పంపిణీ చేస్తున్న దర్జి రాజు

**కొల్చారం, నవంబర్ 14 ప్రభాతవార్త:** యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దర్జి రాజు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం, భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ జయంతి సందర్భంగా సంగాయిపేట ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ పాఠశాలల్లో పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దర్జి రాజు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు భాగ్యరేఖ, అంగన్వాడీ టీచర్లు హైమావతి, లింగమణి, స్వరూప, యాదగిరి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం కృషి : జడ్‌పిటిసి


బేతని సంరక్షణ ఆశ్రమంలోని చిన్నారుల దృశ్యం

**శివ్వంపేట, నవంబర్14 ప్రభాతవార్త:** బాలల శ్రేయస్సే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పిల్లలు రేపటి భారత నిర్మాతలని ఆయన కొనియాడారు. చిన్నారులందరికీ ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట స్థానిక సర్పంచి పి. శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచి ప్రవంతి నవీన్ కుమార్‌గుప్త, ఉప సర్పంచి ఆర్. పద్మావెంకటేష్, నాయకులు వంజరి కొండల్, పోచాగౌడ్, గౌరీశంకర్, ముద్దగల్ల రాజు, భాసంపల్లి కృష్ణాగౌడ్, ఖదీర్, షేక్ అలీ, అశోక్, వార్డు సభ్యులు పంబాల సంతోష్, సింహం తదితరులు ఉన్నారు.

## సబ్ జైలులో అవగాహన కార్యక్రమం

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 14 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని సబ్ జైల్‌లో సోమవారం మెదక్ పోలీస్ శాఖ షీ టీమ్ సిబ్బంది విజయ్, గంగమణిల ఆధ్వర్యంలో మహిళలపై నేరాలు, సైబర్ నేరాలు, మైనర్ బాలికలపై లైంగిక నేరాలు చట్టరీత్యా తీసుకోబడే చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు పర్యవేక్షణాధికారి సుధాకర్‌రెడ్డి, హెడ్ వార్డర్ రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న బండారి గంగాధర్

**శివ్వంపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకలు, మండల టీఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ జాతీయ సేవా రత్న అవార్డు అందుకోవడం గర్వ కారణమని స్థానికులు అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో నిర్వహించిన జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో బండారి గంగాధర్‌కు ఈ అవార్డు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ తాను చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును అందజేయడంపట్ల సంతోషకరంగా ఉందన్నారు. పేదలకు ఆర్థిక సహకారం అందజేయడమే కాకుండా ఆడపడుచులకు పుస్తె మెట్టెలు తనతో పాటు తన కుటుంబం ఆధ్వర్యంలో అందజేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల రామకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ రవి, మాజీ మంత్రి సర్వేపల్లి సత్యనారాయణ, కర్ణాటక రాజ్యసభ సభ్యులు డాక్టర్ హన్మంతయ్య ఉన్నారు.

## వంటిమామిడి మార్కెట్‌యార్డులో సర్వసభ్య సమావేశం

**ములుగు, నవంబర్ 14 (ప్రభాతవార్త):** ములుగు మండలం వంటిమామిడి మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం చైర్మన్ జహంగీర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాము చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ.16.50 లక్షల నిధులు మంజూరుకు తీర్మానం చేయడం జరిగిందని, అలాగే గత సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మాణాలకుగాను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ఆయన తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డులో రోజువారి చెత్తను ఎత్తివేయుటకు ఎలక్ట్రికల్ వాహనమును కొనుగోలు చేయగా ఇట్టి వాహనాన్ని మార్కెట్ సిబ్బందికి అందజేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, కమిటీ సభ్యులు రాందాస్‌గౌడ్, బాపురెడ్డి, కృష్ణమూర్తి, బాలయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, గణేష్, మహాలక్ష్మి, వర్గల్ పిఏసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, చిన్నతిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ హంస మహేష్‌యాదవ్, మార్కెట్ కార్యదర్శి రేవంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థులకు పతకాలు


పతకాలతో విద్యార్థులు

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్14 ప్రభాతవార్త:** యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆదివారం రెండవ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌ను మాస్టర్ కేశవరెడ్డి షోటోకాన్ కరాటే అకాడమీ వాళ్లు నిర్వహించినట్లు రెన్‌జూకీ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే పోటీలకు భూటాన్, నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఉజ్బెకిస్తాన్ దేశాలనుంచి 3500 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. కరాటే పోటీలను దినకర్, రియాజ్, విద్యాసాగర్ మాస్టర్స్ మెంటర్స్‌గా ఉన్నారని తెలిపారు. మెదక్ పట్టణం నుండి సుమారు 60 మంది పాల్గొని వివిధ కేటగిరీల్లో పతకాలు సాధించినట్లు చెప్పారు. పతకాలు సాధించిన విద్యార్థులు.. బాలికల కటాస్ విభాగంలో సిరి, వైష్ణవి (గోల్డ్), ఐశ్వర్య, హన్విత (సిల్వర్), యుక్త, స్ప్రిక్తి, నిజగ్న, స్త్రీనిధ్య, సహస్ర, ఝాన్సీ, సాహిత్య, సోనాక్షి(బ్రౌన్జ్), బాలుర కటాస్ విభాగంలో సోఫోయాన్, గణేష్, అక్షిత్, ప్రణయ్, శాంతి కుమార్ (గోల్డ్), ఆవిష్, మాన్విక్, ప్రణయ్ వర్ధన్, సిరాజ్ రెడ్డి, ఆధిత్య (సిల్వర్), ప్రణయ్ చారి, హరిచరణ్, న్యూథన్, దేవకుమార్, గౌతమ్, నిక్షిత్, వంశీ(బ్రౌన్జ్), బాయ్స్ కమిటీ విభాగం ప్రణయ్, వర్ధన్‌రాజ్, సూరజ్, అబ్దుల(గోల్డ్), అఖిల్ (సిల్వర్)లు పతకాలు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నవీన్, రాకేష్, మాస్టర్‌లు పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పరిశీలిస్తున్న భీమయ్య

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా అభివృద్ధి అధికారి భీమయ్య

**నర్సాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా అభివృద్ధి అధికారి బీమయ్య సందర్శించారు. నర్సాపూర్ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అనంతరం రెడ్డిపల్లి, మహ్మదాబాద్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు ప్రక్రియను, టాబ్లెట్ ఎంట్రీ విధానాన్ని నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు నిర్వాహకులకు సలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. ధాన్యం కొనుగోలులో నిర్వహణ చేస్తున్న కమిటీ పనితీరును చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అభివృద్ధి అధికారి భీమయ్యతో పాటు మండల ఏపిఎం మార్గం గౌరిశంకర్, సిసిలు ప్రవీణ, రవీందర్, అకౌంటెంట్ కొండి మల్లేషం, మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత, కార్యదర్శి గీత, సిఎ లు మంగ, మహేశ్వరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 16న సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ జిల్లా బాలుర జట్టు ఎంపిక

**నర్సాపూర్, నవంబర్ 14 :** ఈ నెల 16న మెదక్ జిల్లా బాలుర సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ జట్టును ఎంపిక చేయడం జరుగుతుందని మెదక్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేసన్ అధ్యక్షులు కొడిప్యాక నారాయణగుప్త తెలిపారు. సోమవారం నర్సాపూర్‌లో ఆయన మాట్లాడుతూ సాఫ్ట్‌బాల్ జట్టు ఎంపిక కోసం అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో పోటీలు నిర్వహించి అందులో రాణించిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హత గల క్రీడాకారులు ఈనెల 16 ఉదయం 10 గంటలకు ఆధార్ కార్డును తీసుకొని క్రీడా మైదానానికి రావాలని ఆయన సూచించారు. ఎంపికైన జట్టు ఈనెల 19 నుండి 20 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో మెదక్ జిల్లా తరపున పోటీల్లో పాల్గొని ఆడనున్నారని ఆయన తెలిపారు.

## వివేకానంద విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 14, ప్రభాతవార్త :** వివేకానంద విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఇందులో విద్యార్థిని, విద్యార్థులు చురుకుగా పాల్గొని వివిద రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఉపన్యాసాలు ఇవ్వటం, పాటలు పాడడం, నృత్య ప్రదర్శనలు ఇవ్వడంతో పాటు యోగా విన్యాసాలు, పిరమిడ్ ప్రదర్శనలు చేస్తూ అలరించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. రామ్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎం. రవీందర్, రాంప్రసాద్, ఏగొండ, అరుణదేవి, హర్ష, శేఖర్, భరత్, స్వాతిలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 14, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం నాడు అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మెన్ బాదె చంద్రం సహకార పతాకాన్ని (ఏడు రంగులు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు అందుబాటులో ఉంటామని అన్నారు. సంఘం ద్వారా అన్ని రకాలుగా రైతులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు పోచమ్మల ఐలయ్య, దేవుని నర్సింలు, సుధాకర్‌రెడ్డి, సీఈవో పుట్టి నర్సింలు (గజ్వేల్), సెక్రటరీ శ్రీనివాస్, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీపీ

**నిజాంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాగరిక, ఉపాధ్యాయులు కనకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై దాడులు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలి

**దుబ్బాక, నవంబర్ 14, ప్రభాతవార్త:**

నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల క్షేమం కోరి పనిచేసే మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అభివృద్ధి పనుల్లో భాగంగా ఆదివారం మానకొండూర్‌లో తొలిపొద్దు కార్యక్రమంలో పాల్గొని బెజ్జంకి వెలుతున్న క్రమంలో నియోజకవర్గంలో గన్నేరువారం మండలంలోని గుండ్లపల్లి వద్ద ఎమ్మెల్యే బాలకిషన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మక్బుల్ హుస్సెన్, దళిత కార్మిక సమఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆస ముత్య, నాయకులు ఇస్తారిగల్ల ఎల్లం, ఎండి సలీం, ఎండి నవాబ్, మద్దికుంట రాజులు కలసి సోమవారం దుబ్బాక పట్టణంలో దుబ్బాక ఎస్ఐ మహేదర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేపై దాడి జరపడం సరైన పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యేపై దాడిజరిగిందంటే అది ప్రజాస్వామ్యంపై దాడి జరిగినట్లే అన్నారు. ఎమ్మెల్యేపై దాడి జరిపిన వారిని పట్టపరంగా శిక్షించాలని మైనార్టీ, దళిత సంఘాలు డిమాండ్ చేశారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి రమేశ్ తదితరులు

## తొలిమెట్టు ప్రకారం విద్యా భోదన చేయాలి : డిఇవో

**నర్సాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:** ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో తొలిమెట్టు ప్రకారం విద్యా భోదన చేయాలని జిల్లా విద్యాధికారి రమేశ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి పాఠశాలను సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు పర్యవేక్షణలో భాగంగా రమేశ్, జిల్లా సెక్టోరియల్ అధికారి సుభాష్, నోడల్ అధికారి చంద్రశేఖర్‌తో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీంచారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాల ప్రణాళిక, సమయపాలన, భోదనా పద్దతులను, అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ విదానంతో బోధిస్తున్నారా లేదా అన్న విషయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ నోడల్ అధికారి శ్రీనివాస్, నర్సాపూర్ సిఆర్‌పి నర్సింహాచారి, ఉపాధ్యాయులు వసంత, గీత, కరుణశ్రీ పాల్గొన్నారు.

## మన ఊరు-మన బడి పనులను ప్రారంభించిన ఎంఇవో

**కొల్చారం, నవంబర్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జెడ్పీజీహెచ్ఎస్ పాఠశాలలో మన ఊరు–మన బడి కింద చేపట్టిన పనులను మండల విద్యాధికారి నీలకంఠం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

**నిజాంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం రోజున గ్రామ సర్పంచ్ చప్పెట నర్సింహారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ మేరకు గ్రామానికి చెందిన కాకి మల్లేశంకు 20 వేల రూపాయలు, సంగోళ్ల రేవతికి 26 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుకు సహకరించిన మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్‌లకు వారు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, వార్డు సభ్యులు బొమ్మన కిష్టయ్య, రామాంజనేయ గౌడ్, బొమ్మెన స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

**కోహెడ, నవంబర్ 14,ప్రభాతవార్త :** కుటుంబ కలహాలతో యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని తంగళ్లపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన రాజు(26) ట్రాక్టర్ నడుపుతూ జీవిస్తున్నట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. ట్రాక్టర్ మరమ్మతు కోసం ఇంట్లో డబ్బులు అడగగా కుటుంబీకుల మందలించడంతో మనస్తాపానికి గురైన యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ఒడిగట్టారని తెలిపారు. వెంటనే కుటుంబీకులు రాజును చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించిగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వివరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చోరీ కేసును ఛేదించిన దుబ్బాక పోలీసులు

దుబ్బాక, నవంబర్ 14, ప్రభాతవార్త: శనివారం రోజున సాయంత్రం అందజా 6 గంటలకు దుబ్బాక పట్టణంలోని ఎస్‌సి కాలనీలో నడుచుకుంటూ వెళ్తున్న మాదుగుల మల్లవ్వ(48)మెడలో నుండి మూడు తులాల బంగారు పుస్తెలతాడును గుర్తు తెలియని దొంగ దొంగిలించుకొని పోగా అదే రోజు దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో ఎల్లవ్వ ఫిర్యాదు చెయగా ఫిర్యాదు మేరకు పోలీసులు కేస్ నమోదు చేశారు. ఈ కేసులో దొంగ ఆచూకి తెలుసుకోవాడినికి దుబ్బాక ఎస్ఐ మహేందర్ నేతృత్వంలో క్రైం పార్టీ కానిస్టేబుల్లు రాంజీ, రాజి రెడ్డిలతో ప్రత్యేక టీం ఏర్పాటు చేశారు. దొంగల ఆచూకి కొరకు పోలీసులు గాలించగా సోమవారం హబ్సిపూర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేయగా ఉదయం 10 గంటలకు నేరస్తులు గంగాధరి రామస్వామి, మిద్దె స్వామిలు టివిఎస్ వాహనపై వస్తూ పోలీస్ పార్టీని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వారిని వెంబడించి పట్టుకుని తనిఖీ చెయగా రామస్వామి వద్ద ఈ కేసుకు సంబదించిన మూడు తులాల బంగారు పుస్తెల తాడు దొరికింది. వెంటనే వారిద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా గంగాధరి, రామస్వామి, మిద్దె స్వామిలు కలసి శనివారం దుబ్బాకకు వచ్చి మాదుగుల మల్లవ్వను వెంబడిస్తూ వెళ్లి సాయంత్రం అందజ 6 గంటలకు మల్లవ్వ మెడలో నుండి మూడు తులాల పుస్తెల తాడును రామస్వామి తెంపి దొంగిలించిన తర్వాత ఇద్దరు కలసి టివిఎస్ ఎక్సెల్ వాహనంపై వారి గ్రామాలకు పారిపోయారు. ఇట్టి వస్తువులను సిద్దిపేటలో అమ్మడానికి వెళ్తున్నట్లు నేరమును ఒప్పుకున్నారు. నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించడం జరిగిందని ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఈ కేసులో నేరస్తులను ఎంతో చాకచక్యంగా పట్టుకున్న క్రైం పార్టీ సిబ్బంది రాంజీ, రాజిరెడ్డిలను సిఐపి అభినందించారు.


నిందితులను మీడియాకు చూపుతున్న పోలీసులు


నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

## నేటి బాలలే రేపటి పౌరులు

**వెల్దుర్తి, నవంబర్ 14 ప్రభాతవార్త:** ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నేటిబాలలే రేపటి పౌరులు అంటూ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేట మండలంలో...**


చెన్నాయిపల్లిలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

**మెదక్, నవంబర్ 14, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేటతో పాటు శాలిపేట, గజగట్లపల్లి, కామారం, తదితర గ్రామాలలోని పాఠశాలలో విద్యార్థులు చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చెన్నాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బండారు ప్రవీణ్ కుమార్ సహకారంతో 70 మంది విద్యార్థులకు పరిక్షా ప్యాడ్‌లు, పెన్నులను అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, జబ్బర్, ఎస్ఎంసీ చైర్మన్ చంద్రం, ఉప సర్పంచి నెల్లూరు, నాయకులు యాదగిరి, అత్తిలి నాగరాజు, శివరాములు, సత్యనారాయణ, శ్రీహరి, మణిదీప్, గణేష్ పాల్గొన్నారు. అలాగే చిన్నశంకరంపేట పట్టణానికి చెందిన శ్రీసాయి విద్యాలయం విద్యార్థులు చాచా నెహ్రూ వేషదారణతో అందరిని ఆకట్టున్నారు.

**విష్ణు ఉన్నత పాఠశాలలో...**



బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు

**నర్సాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:** బివిఆర్ఐటిలోని విష్ణు ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు జామీ అధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు విద్యార్థులు బాలల దినోత్సవ విశిష్టత గురించి మాట్లాడం జరిగింది. కాగా విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. వ్యక్తిత్వ వికాసం, భాషా నైపుణ్యాలు, చెకుముకి, మానసిక ఉల్లాసం, బంతి ఆట, వివిద రకాల వస్తువులను గుర్తు పట్టడం చిత్రలేఖనం, ఏకపాత్రాబినయం వంటి పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం ప్రధానోపాధ్యాయులు జామీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అదేవిదంగా మిగతా విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులను ఇవ్వడం జరిగింది.

## బాధితులకు ఆర్థిక సహాయం

**కొల్చారం, నవంబర్ 14 ప్రభాతవార్త:** సోమవారం మండల పరిధిలోని దొంతి గ్రామానికి పానగారి రవీందర్ భార్య మృతి చెందింది. విషయం తెలుసుకున్న శివ్వంపేట జెడ్పీటీసీ మహేష్‌గుప్త వారి ఇంటికి వెళ్లి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన పక్షపాతంతో బాధపడుతున్న చిన్నగారి బాలయ్య ఇంటికి వెళ్లి మరో రూ. 5 వేల అందజేసి పరామర్శించి భరోసా కల్పించారు. అలాగే ఇటీవల ప్రమాదవశాత్తు నడుము ఆపరేషన్ చేయించుకున్న ఇదే గ్రామానికి చెందిన బొద్దుల నరేందర్ కుటుంబాన్ని పరామర్శించి మరో 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ, నాయకులు బొద్దుల భిక్షపతి, షఫీయోద్దీన్, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్ తదితరులు ఉన్నారు.

## సాల్మన్‌రాజ్‌పై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుల రిమాండ్

**-మెదక్ పట్టణ సీఐ మధు**

**మెదక్ అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త:** మెదక్ సీఎస్ఐ చర్చి బిషప్ రెవరెండ్ సాల్మన్ రాజ్‌పై ఆదివారం కత్తితో హత్యాయత్నానికి పాల్పడిన నిందితులు రాంచందర్, సంపత్, ప్రభాకర్, నోబెల్సన్, సుమిత్ రాజ్, సుజిత్ రాజ్, రాజ్ కిరణ్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు మెదక్ పట్టణ సీఐ మధు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హత్యాయత్నానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు.

## యువకుడి ఆత్మహత్య

**నర్సాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:** మద్యానికి అలవాటుపడి ఒక యువకుడు ఇనుప సీకుతో చాతిలో పొడుచుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నర్సాపూర్‌లో సోమవారం జరిగింది. ఎస్ఐ గంగరాజు కథనం ప్రకారం... ప్రకాశం జిల్లా కనిగిరి మండలం సిఎస్‌పురంకు చెందిన నాగిరికంటి ఆశీర్వాదం కొన్ని సంవత్సరాలుగా నర్సాపూర్‌లో ఉంటూ ఓ హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఆశీర్వాదంకు ఇద్దరు కొడుకుల ఒక కూతురు ఉండగా భార్య 4 సంవత్సరాల క్రితం మృతి చెందింది. కాగా పెద్దకుమారుడు నాగరికంటి జాను(25), చిన్నకుమారుడు కాలేజీలో చదువుతుండగా కూతురు ఇంటి వద్దే ఉంటుంది. కాగా పెద్దకుమారుడు జాను 7 వ తరగతి వరకు చదువుకొని ఇంటివద్ద ఉంటూ జులాయిగా తిరుగుతున్నాడు. అతడు మద్యానికి బానిసగా మారాడు. ఈ నెల 11వ తేదీనా కూలి డబ్బులతో మద్యం తాగాడు. అనంతరం ఇంకా మద్యానికి డబ్బులు కావాలని తండ్రి ఆశీర్వాదాన్ని అడిగాడు. ఆయన డబ్బులు లేవని హోటల్‌కి పనికి వెల్లిపోయాడు. ఈక్రమంలో మద్యం మత్తులో ఇంట్లో ఉన్న ఇనుప సీకుతో ఛాతీలో పొడుచుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది చూసిన కూతురు వెంటనే తండ్రికి సమాచారం ఇచ్చింది. తండ్రి వెంటనే వచ్చి జానును నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరిలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం జాను మృతి చెందాడని ఎస్ఐ గంగరాజు తెలిపారు. మృతుడి తండ్రి ఆశీర్వాదం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కొల్చారం, నవంబర్ 14 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. కుటుంబీకులు, ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం అప్పాజిపల్లి గ్రామానికి చెందిన చింతల చంద్రశేఖర్‌కు (26) కొద్ది నెలల క్రితం అప్పాపల్లి గ్రామం వద్ద మెదక్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నారాయణ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం అప్పాజిపల్లికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ సంఘటనతో అప్పాజిపల్లిలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారుడు, ఒక కూతురు ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

# ప్రజల సమస్యల స్వీకరణ...పరిష్కార దిశగా చర్యలు

## మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 14, ప్రభాతవార్త:**

రామాయంపేట మున్సిపాలిటీలో చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పాలకవర్గం చేపట్టిన ప్రతి సోమవారం–ఒక వార్డు పర్యటన కార్యక్రమం మూడవ సోమవారం కొనసాగింది. పాలకవర్గం 8వ వార్డులో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అధికారులు నోట్ చేసుకుంటూ, అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని శాఖల వారిగా చైర్మెన్ జితేందర్‌గౌడ్ ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పూర్తి స్థాయిలో తీరుస్తామని చైర్మెన్ జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ప్రజలనుండి ఆసరా పెన్షన్ దరఖాస్తులు స్వీకరించారు. పట్టణంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంలో పనితీరు మెరుగు పరుచటానికిగాను సత్వర చర్యలు చేపడతామన్నారు. మున్సిపాలిటీకి మంజూరు కాబడిన నిధులను బట్టి ఏసమస్య అత్యవసరమో, ఏసమస్య తర్వాత చేయాలో పాలకవర్గం అందరి సమక్షంలోనే చర్చించి, నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అధికారుల సలహాలతో ఒక క్రమ పద్దతిలో సమస్యలన్నింటిని పూర్తిచేస్తామన్నారు. అందుకు అన్ని వార్డుల కౌన్సిలర్‌లతో పాటు, పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, కమిషనర్ ఉమాదేవి, పాక్స్ చైర్మెన్ బాదె చంద్రం, కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, దేమె యాదగిరి, గజవాడ నాగరాజు, చిలుక గాంగాధర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, నాయకులు దేవుని రాజు, చింతల యాదగిరి, సరాఫ్ శ్యామ్, మల్యాల కిషన్, ఐరేని పృథ్వీరాజ్‌గౌడ్ (బాలు), కన్నాపురం కృష్ణాగౌడ్, ఎస్‌కె. అహ్మద్, ఎర్రం అంజనేయులు, బొందుగుల రాజు, నవాత్ మహేష్, తో పాటు మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్‌లు, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



నెహ్రూ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

## నెహ్రూ జయంతి రోజునే బాలల దినోత్సవం

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త :** పట్టణంలోని నెహ్రూ చౌరస్తాలో సోమవారం భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నెహ్రూ జయంతి రోజునే దేశ వ్యాప్తంగా బాలల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, ఇంచార్జీ కమిషనర్ సాయి ప్రణీత్, కౌన్సిలర్ కొంకటి నళినిదేవి, బోజు రమాదేవిరవీందర్, కోమటి స్వర్ణలత, పెరుక భాగ్యరెడ్డి, పున్న లావణ్య సది, చిత్తారి పద్మ, భూక్య సరోజన, వల్లపు రాజు, వాల సుప్రజ నవీన్‌రావు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్‌తో చిట్టి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను పిసిసి మెంబర్ కేడం లింగమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి చిత్తారి రవిందర్, నాయకులు ఎండి హస్సన్, పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, మున్సిపల్ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు రాజు, సరోజన, లావణ్య సదితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ అమలు పరిరక్షణే ధ్యేయం

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెన్న రాజు**



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు వెన్న రాజు

**హుస్నాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ అమలు పరిరక్షణే ధ్యేయమని మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వెన్న రాజు అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ భవన్‌లో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాలమేరకు మాలల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వెన్న రాజు హాజరు కాగా సంఘం మండల అధ్యక్షుడు బురుగు కిష్టస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెన్న రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణే తెలంగాణ మాలమహానాడు ధ్యేయం అన్నారు. మాలల ఐక్యతకు డిసెంబరు 18వ తేదీన చలో వరంగల్ సమరభేరి సభకు ప్రతీ గ్రామం నుండి పెద్ద ఎత్తున మాలల తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సొల్లు రాజమల్లు, కోశాధికారి నలవాల ఆనందం, పట్టణ ప్రధాన కార్యదర్శి బూరుగు సతీష్, అక్కన్నపేట మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, వెంటకస్వామి, గద్దల వెంకటయ్య, గద్దం సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలి



వాల్ పోస్టర్‌ను అవిష్కరిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, నవంబర్ 14, ప్రభాతవార్త :** సిద్దిపేటలో ఈనెల 21,22, 23వ తేదీలలో జరిగే సీఐటీయూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో హమాలీ కార్మికులతో కలిసి రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను సీఐటియూ ఎప్పటికప్పుడు తిప్పికొడుతుందన్నారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను ఎమ్మెల్యే వెంటనే అమలు చేయాలి



మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు

**మిరుదొడ్డి, నవంబర్ 14, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారని ఎంపిపి గజ్జల సాయిలు, టిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు తోట అంజిరెడ్డి, అత్మకమిటీ చైర్మన్ నెమిలే భాస్కరాచారి అన్నారు. సోమవారం ఎంపిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉప ఎన్నికలో అనేక హామీలు ఇచ్చి ఎమ్మెల్యేగా రఘునందన్ రావు గెలిచారని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే సమయం వచ్చినప్పుడు ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వల్లాల సత్య నారాయణ, వైస్ చైర్మన్ మల్లేశం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తుమ్మల బాలరాజు, కాలేరు శ్రీనివాస్, టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సుజాత పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదువుకుని లక్ష్యాలను సాధించాలి

**దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

**మిరుదొడ్డి, నవంబర్ 14, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదువుకొని లక్ష్యాలనుసాధించాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల తరగతి నాలుగుగోడల మధ్యలోనే దేశ నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువులో పాటు క్రీడలపై దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, బిజెపి శ్రేణులు దేవరాజు, మల్లన్నగారి బిక్షపతి, మద్దెల రోశయ్య, మల్లేశం, అమర్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, నక్క రాములు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

# జవహర్‌లాల్ నెహ్రూకు ఘన నివాళులు

**హుస్నాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త**

సర్ సివి రామన్ ఉన్నత పాఠశాలలో సోమ వారం భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాయిత నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నెహ్రూ, అల్లూరి సీతారామరాజు, జాన్సీ లక్ష్మిబాయ్, భగత్‌సింగ్ వేషధారణతో పలువురిని ఆకర్షించారు. విద్యార్థులు ఆట, పాటలతో అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నవ భారత్ పాఠశాలలో...**

పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారంబాలల దినోత్సవాన్ని పాఠశాల డైరెక్టర్ గంగరవేని రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

**శ్రీచైతన్య పాఠశాలలో...**

పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ కృష్ణవేణి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు పాఠశాలలో ఆట, పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ మల్లెపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం లక్ష్మణ్‌రావు, ఆర్ఐ రాజు, కోఆర్డినేటర్ రాయుడు, సతీష్, ఏవో తిరుపతి, ఇంచార్జీ అశ్వినితో పాటు పిఈటి రాజు తదితరులు పాల్గొన్నారు.



జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కాయిత నారాయణరెడ్డి

**సెయింట్ జోసఫ్ పాఠశాలలో...**

హుస్నాబాద్ పట్టణంలోని సెయింట్ జోసఫ్ పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వేషధారణతో ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**బాలికల జూనియర్ కళాశాలలో...**

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ రాంచంద్రారెడ్డి, డిగ్రీకళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజమల్లయ్యలు పాల్గొని విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం గురి ంచి వివరించారు. ఈ కార ్యక్రమంలో ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కరుణాకర్‌తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ ఇంటర్ మీడియట్ బోర్డులో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ అనారోగ్యంతో మరణించగా వారి మృతికి మౌనం పాటించి సంతాపం తెలిపారు.

**వికాస్ జూనియర్ కళాశాలలో...**

హుస్నాబాద్ పట్టణంలోని వికాస్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు కళాశాల కరస్పాండెంట్ మడ్డి స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండి వరుణ్, అధ్యాపక బృధం దేవేందర్, శ్యామల, చిట్టి, సౌజన ్య, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**మిరుదొడ్డి, నవంబర్ 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి, సంక్షేమ దిశగా పని చేస్తుందని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజా శర్మ, ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 105 మంది లబ్దిదారులకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో కలిసి వారు కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్, బిజెపి శ్రేణులు గజ్జల సాయిలు, బక్కి వెంకటయ్య, పోలీసు రాజు, భాస్కరాచారి, వల్లాల సత్యనారాయణ, తోట అంజిరెడ్డి, దేవరాజు, బాలరాజు, పన్యాల వెంకటరెడ్డి, కంచం యాదగిరి, లక్ష్మీ, శాంతమ్మ, పెద్ది కవిత, బాలమల్లేశంగౌడ్, కామిని మంజుల వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై దాడికి యత్నించడం హేయమైన చర్య



టిఆర్ఎస్ అధ్వర్యంలో నిరసన బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, నవంబర్ 14, ప్రభాతవార్త :** అదివారం గన్నేరువరం మండల గుండపల్లి క్రాస్‌రోడ్డు వద్ద రాజీవ్ రహదారిపై కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కారును అడ్డగించి దాడికి యత్నించడం హేయమైన చర్య అని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేను అడ్డగించి దాడికి యత్నించినందుకు నిరసనగా సోమవారం మండల అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి అధ్వర్యంలో మండలంలోని తోటపల్లి గ్రామంలో గల రాజీవ్ రహదారి నుంచి గన్నేరువరం వరకు సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు బైక్‌ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అదివారం బెజ్జంకి మండల పర్యటనకు విచ్చేస్తున్న ఎమ్మెల్యేను దారి కాచి దొంగల్లా కారును ధ్వంసం చేసిన కాంగ్రెస్ నాయకులు వారి పార్టీ కనుమరుగుతుందన్న సత్యాన్ని గ్రహించిన ఎమ్మెల్యేపై దాడికి పాల్పడి అక్కస్సును వెల్లగక్కడం సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ చట్టాలపై అవగాహన





దామరకుంటలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మర్కుక్, నవంబర్ 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గజ్వేల్ సబ్‌డివిజన్ షీటీమ్ ఇన్‌ఛార్జి, ఏఎస్ఐ అమృత్ ఆధ్వర్యంలో సోమవారం మహిళల రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. పోక్సో చట్టం, బాల్య వివాహాలు, ట్రాఫికింగ్, ర్యాగింగ్, సైబర్ నేరాలపై షీటీమ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పలు పాఠశాలల్లో బాల బాలికల రక్షణపై ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏదైనా అవసరం ఉంటే డయల్ 100కు కాల్ చేయాలని, ఎవరైనా వేధించినా, రోడ్డుపై అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే 100 లేదా పోలీస్ కమిషనల్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ ద్వారా లేదా వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఇన్‌ఛార్జి బాల్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సంజీవరెడ్డి, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, యుగంధర్, అన్వేష్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు

**మర్కుక్, నవంబర్ 14 (ప్రభాతవార్త):** ఆయిల్‌ఫామ్ సాగు చేసిన రైతులు అంతర పంటలు వేసుకొని లాభాలు గడించాలని మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆయిల్‌ఫామ్ సాగుచేసిన తోటలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజిరెడ్డి అనే రైతు ఆయిల్‌ఫామ్ తోటలో అంతర పంటగా కాకరను సాగుచేసి మంచి లాభాలు పొందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ సాగుకు ఎంతగానో సబ్సిడీ ఇస్తుందని, 90 శాతం రాయితీపై డ్రిప్ అందిస్తుందన్నారు. రైతులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆయిల్‌ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. అంతర పంటలుగా వరి, చెరుకు, పండ్ల తోటలు తప్ప మిగతా పంటలను సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రజినికాంత్, రైతులు పాల్గొన్నారు.

## మంచి విద్యతో ఉత్తమ ఫలితాలు సాధ్యం

**ములుగు, నవంబర్ 14 (ప్రభాతవార్త):** మంచి విద్యతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు బాపురెడ్డి అన్నారు. సోమవారం ములుగు మండల పరిధిలోని జప్తిసింగాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాబోధనలో ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో బోధన చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కోసం రోటరీ ఇంటర్నేషనల్ వివిధ పథకాలతో ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ కోశాధికారి నరసింహారెడ్డి, సభ్యులు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంగడికిష్టాపూర్‌లో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

## మర్కుక్ మండలంలో బాలల దినోత్సవం

**మర్కుక్, నవంబర్ 14 (ప్రభాతవార్త):** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ఎర్రవల్లి, అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. అంగడికిష్టాపూర్‌లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు నృత్యాలు, పాటలతో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ దేశ తొలి ప్రధానమంత్రి చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మిరాములుగౌడ్, భాగ్యబిక్షపతి, అశోక్, ఎంపిటిసి నరేందర్, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఓంకార్‌రాధాకృష్ణ, రామకృష్ణారెడ్డి, హారిక, కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శంభు దేవాలయంలో ఉత్సవాలు ప్రారంభం

**నంగునూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :** పాలమాకులలోని పురాతన శంభు దేవాలయంలో 5 రోజుల పాటు జరుగనున్న శతచండి యాగం సోమవారం ప్రారంభమైంది. యాగ నిర్వాహకులు ద్వివేది బ్రహ్మశ్రీ జన్మంఛ సీతారామశర్మ ఆధ్వర్యంలో మొదటి రోజు శంభు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి పూజ, గురు వందనం పంచ గవ్య మేళనం. యాగశాల, స ంస్కారం గోపూజ, చండీ యంత్రస్థాపన సప్తశతి చతుర్వేద పారాయణం, కుంకుమార్చన, సుహాసిని కన్యకా పూజ నిర్వహిం చారు. సాయంత్రం బాచనపల్లి సంతోష్‌కుమార్ ప్రవచనం విపంచి శశిధర శర్మచే భక్తి సంగీత విభావరి సువాక్షరి మూలమంత్ర అనుస్థానం వస్త్రావదాన సేవా నిర్వహించారు. కార్యక్రమంలో జన్మించ చిత్తారి శర్మ, తులసమ్మ దంపతులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**జగదేవ్‌పూర్, నవంబర్ 14 (ప్రభాతవార్త):** పేదలకు ఆపదలో అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని ఎంపిపి బాలేషంగౌడ్, గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన కర్ణాకర్, నర్సమ్మ, నాగపురి కనకవ్వలు ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందగా ఎక్కువ మొత్తంలో ఖర్చు కావడంతో కర్ణాకర్‌కు రూ.21వేలు, నర్సమ్మకు రూ.16వేలు, నాగపురి కనకవ్వకు రూ.10,500ల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. అదేవిధంగా జగదేవ్‌పూర్‌లో ఎంపిపి బాలేషంగౌడ్, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌లు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, జగదేవ్‌పూర్ ఎంపిటిసి కవితశ్రీనివాస్‌రెడ్డి, కొండపోచమ్మ డైరెక్టర్ కుమ్మరి కనకయ్య, గ్రామ తెరాస అధ్యక్షుడు బుద్ద నాగరాజు, నాయకులు కలీల్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో ఆదర్శంగా నిలిచిన సర్కార్ బడి

**మర్కుక్, నవంబర్ 14 (ప్రభాతవార్త):** అందరి సహకారంతోనే మూతపడే దశ నుండి నేడు ఇతర పాఠశాలలకు ఆదర్శంగా అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల నిలిచిందని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్‌ఎంపిపి బాల్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు సుమారు రూ.లక్ష విలువైన స్పోర్ట్స్ టీషర్ట్స్‌ను అందజేశారు. అంతకుముందు పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, పాటలు, స్పీచ్‌లు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దాతలను ప్రధానోపాధ్యాయుడు ఓంకార్‌రాధాకృష్ణ, సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్, ఎంపిటిసి నరేందర్‌లు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా హాజరైన అతిథులు మాట్లాడుతూ అంగడికిష్టాపూర్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. కార్యక్రమంలో చేబర్తి సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ బాల్‌రెడ్డి, స్టార్ యూత్ అధ్యక్షుడు రాముగౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, నర్సింహ్మాచారి, కుమ్మరి కనకయ్య, మన్నె శ్రీనివాస్, తిరుపతి, వివిలు కృష్ణ, నవీన, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## సమస్యలపై ప్రశ్నిస్తే గూండాలని సంబోధించడం సరికాదు

**బెజ్జంకి, నవంబర్ 14, ప్రభాతవార్త :** సమస్యలను పరిష్కరించాలని ప్రశ్నిస్తుంటే బిజెపి నాయకులను గుండాలు అని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సంబోధించడం సరికాదని బిజెపి మండల అధ్యక్షులు దోనె అశోక్ మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, బిజెపి, యువజన సంఘాల ఆధ్వర్యంలో గుండ్లపల్లి వద్ద రాస్తారోకో నిర్వహిస్తుండగా అటువచ్చిన ఎమ్మెల్యేను నిలదీసిన బిజెపి నాయకులను గుండాలు, రౌడీలు అని సంబోధించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మండల కేంద్రంలో గత ఏడాది బెజ్జంకి నుంచి చీలాపూర్‌పల్లి, చీలాపూర్ నుంచి కొత్తపల్లి మీదుగా రేగులపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి వదిలేశారని అభివృద్ది చేస్తున్నామని చెబుతూ శిలాఫలకాలకే పరిమితమవడం వారి చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి పేరిట మండలంలో వేసిన శిలాఫలకాల పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని బిజెపి నాయకులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యాలను వెంటనే విరమించుకో వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దొంతరవేణి శ్రీనివాస్, గైన రాజు, వడ్లూరి శ్రీనివాస్, వెంకటేశం, సంగం రవి, ప్రవీణ్, మంద వంశీకృష్ణ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు వేసిన శిలాఫలకాన్ని చూపుతున్న బిజెపి నాయకులు



మాట్లాడుతున్న ఎస్ఐ కృష్ణమూర్తి

## ఘనంగా బాలల దినోత్సవం

**జగదేవ్‌పూర్, నవంబర్ 14 (ప్రభాతవార్త):** మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వట్టిపల్లి పాఠశాలలో జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణమూర్తి హాజరై విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు, చెడు అలవాట్లకు గురికాకుండా ఒక లక్ష్యం దిశగా విద్యనభ్యసించి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. అదేవిధంగా అలిరాజపేట గ్రామంలోని సెయింట్ విన్సెంట్, మండలకేంద్రంలోని అక్షర పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక సర్పంచ్ రజితరాజేందర్‌రెడ్డి, ఎంపిటిసి స్రవంతి శివ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**హుస్నాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త :** సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని షీటీమ్ డివిజన్ ఏఎస్ఐ మల్లేశం అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని మార్కెట్ యార్డులో పని చేస్తున్న కార్మికులకు, రైతులకు సైబర్‌నేరాలతోపాటు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. రక్షణకు చట్టాలు, ఫోక్సో చట్టం, బాల్య వివాహాల గురించి అవగాహన కలి ్పంచారు. హుస్నాబాద్ డివిజన్‌లో ఎక్కడైనా ఎవరైనా అనుమానాస ్పదస్థితిలో కనిపిస్తే 100, 8333998699 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో షీటీమ్ సభ్యులు మహిళా కానిస్టేబుల్ రజిత, దుద్యానాయక్, కరుణాకర్, మహేష్ పాల్గొన్నారు.

## ప్రతీ కార్మికుడు పిపిఈ కిట్ ధరించాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త :** మున్సిపల్‌లో పనిచేసే ప్రతీ కార్మికుడు పిపిఈ కిట్ ధరించాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ కార్మికుడు పిపిఈ కిట్లు ధరించి విధులు నిర్వర్తించాలని, తద్వార అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చున్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన భాధ్యత పారిశుద్య కార్మికులపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, ఇంచార్జి కమిషనర్ సాయి ప్రణీత్, 20వ వార్డు కౌన్సిలర్ వాల సుప్రజ నవీన్‌రావు, ఇంచార్జీ శానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రను అడ్డుకుంటే ప్రత్యక్ష దాడులు నిర్వహిస్తాం

**-వైఎస్ఆర్ టిపి నియోజకవర్గ నాయకులు మల్లిఖార్జునరెడ్డి**

**హుస్నాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పాదయాత్రను టిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం సిగ్గుచేటని వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గ నాయకులు మల్లిఖార్జున రెడ్డి అన్నారు. సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 208 రోజులుగా షర్మిల దాదాపు 3200 కిలోమీటర్లు పాదయాత్రను చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గట్టు సాయి, నాయకులు రమేష్, భాస్కర్‌రెడ్డి, సంతోష, రవి, ఐలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అద్దె పరికరాలు సద్వినియోగం చేసుకోవాలి

**నంగునూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :** సెర్ప్, డీఆర్‌డిఎ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ అద్దె పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయ అవరణలో రాష్ట్ర అయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎద్ల సోమిరెడ్డితో కలిసి వ్యవసాయ అద్దె పరికరాల కేంద్రంను ప్రారంభించి మాట్లాడారు. టిఆర్ఎస్ సర్కారు రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐకెపి, సెర్ప్ అధ్వర్యంలో వ్యవసాయ అద్దె పరికరాల కేంద్రం ఏర్పాటు చేస్తుందన్నారు. అద్దె పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, ఎపిఎం అంజనేయులు, సీసీలు లింగం, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జయపాల్‌రెడ్డి, కోల మహేందర్, వేణు, చక్రవర్తి, పరమేశ్వర్, రాము, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

**హుస్నాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామ శివారులో జరిగింది. ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ కథనం ప్రకారం... అక్కన్నపేట మండలం గుబ్బడి గ్రామానికి చెందిన గూళ్ల ఎల్లమ్మ ఇటీవల కూతురు వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో పందిల్ల గ్రామ శివారులో కపూర్ నాయక్ తండాకు చెందిన బానోతు మల్లు ద్విచక్ర వాహనంపై అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఎల్లమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు ఎల్లమ్మను హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోస ం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు గూళ్ల రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## స్నేహితుని కుటుంబానికి మిత్రుల చేయూత

**జగదేవ్‌పూర్, నవంబర్ 14 (ప్రభాతవార్త):** చిన్ననాటి స్నేహానికి అండగా నిలుస్తూ అతడి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేసి స్నేహం విలువను చాటుకున్నారు. మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్ ఇటీవల మృతిచెందాడు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. వీరిది పేద కుటుంబం కావడంతో పోషించే యజమానిని కోల్పోవడంతో వీధినపడే పరిస్థితి ఏర్పడింది. విష యం తెలుసుకున్న శ్రీనివాస్ స్నేహితులు సోమవారం కుటుంబసభ్యులను పరామర్శించి కూతురు పేరుపై రూ.లక్ష డిపాజిట్ చేసిన బాండ్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగ వెంకటేష్‌గౌడ్, శ్రీరాములు, అభిలాష్, రాజేశ్, మహిపాల్‌రెడ్డి, రామరాజు, రాములు, మల్లేశం, శ్రీనివాస్, రవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : వైస్ ఎంపిపి రవీందర్

**కొండపాక, నవంబర్ 14, ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని వైస్ ఎంపిపి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. మండల పరిధిలోని లకుడారంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు మద్దతు ధరను చెల్లించడానికే సిఎం కెసిఆర్ గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. రైతు సంక్షేమానికి టిఆర్ఎస్ సర్కారు కృతనిశ్చయంతో పనిచేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కందూరు కనకవ్వ, రైతుబంధు గ్రామ కమిటీ అధ్యక్షులు కరుణాకర్, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కంకణాల మల్లేశం, టిఆర్ఎస్ నాయకులు దేవి నర్సిం లు, వార్డు సభ్యులు కనకయ్య, భూపాల్, ఎల్లు నరసి ంహారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని రాంపల్లి, ఖమ్మంపల్లి గ్రామాల్లో ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కో-అర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న చింతా ప్రభాకర్

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**సదాశివపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:** రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ చైర్మన్ చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఉదయం సదాశివపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25మంది లబ్దిదారులకు 10లక్షల 75వేల ఐదు వందల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పెద్దగొల్ల ఆంజనేయులు, అరిఫోద్దిన్, ఎంపిటిసిలు మాధవరెడ్డి, సత్యనారాయణ, సంతోష్‌గౌడ్, సుధాకర్, సర్పంచులు ఏసయ్య, లక్ష్మారెడ్డి, నరేష్‌గౌడ్, రాములు, శ్రీనివాస్, శేఖర్, నిజామ్, నాయకులు విఠల్‌రెడ్డి, చోటుమియా, నగేష్, నభిసాబ్, మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులకు సన్మానం

**జహీరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** మెడిసిన్‌లో ప్రవేశం అందుకున్న గిరిజన విద్యార్థినిని టీబేస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. టిబేస్ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యలో ప్రతిభ చాటిన సర్జారావు పేట తండాకు చెందిన పర్శురామ్, పత్రు నాయక్ తండాకు చెందిన సుప్రియ, జహీరాబాద్‌కు చెందిన నీహారికలను టీబేస్ నాయకులు తులసీరామ్ రాథోడ్, అర్జున్ చవాన్, రమేశ్ బానోత్, హీరాలాల్ చవాన్, సొసైటీ చైర్మన్ కిషన్‌రావు పవార్, ఎస్ఎస్‌బిఎస్ నాయకులు మోతిరాం రాథోడ్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో మంగళి దుకాణం దగ్ధం

**సంగారెడ్డి, నవంబర్ 14, ప్రభాతవార్త:** రేగోడ్ మండల పరిధిలోని కోత్వాల్‌పల్లి గ్రామంలో సోమవారం మద్యాహ్నం సమయంలో విద్యుత్ షాక్ సర్క్యుట్ వలన మంగలి దుకాణం దగ్ధం మైనట్లు దుకాణం యజమాని తెలిపారు. గ్రామానికి చెందిన మంగలి గోపాల్ వికాలాంగుడు అయితే జీవనోపాధికొరకు మంగలి దుకాణం ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. విద్యుత్ షాక్ సర్క్యూట్ వలన దుకాణం పూర్తిగా కాలిపోయినందున ఆయన తీవ్ర ఆందోళన చేందాడు. దుకాణం పూర్తిగా కాలిపోవడంతో లక్ష రూపాలయ ఆస్తిన ష్టం వాటిల్లిందని ఆయన అన్నారు. మంగలి గోపాల్ కు దుకాణం కాలిపోవడంతో బతుకుతెరువు కొల్పోయడని అధికారులు స్పందించి తానను ఆర్థికంగా ఆదుకోవాని ఆయన కోరారు. గ్రామస్థులు మాట్లాడుతూ గోపాల్ వికాలాంగుడు కావడం వలన వేరు పని చేయడం కష్టంగా ఉంటుందని, కావున ఆయనపై దయతలచి ఆర్థికంగా ఆదుకోవాని వారు కోరారు.

## సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషి ఫలితమే మెడికల్ కళాశాల

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 14, ప్రభాతవార్త:** సంగారెడ్డికి మెడికల్ కళాశాల మంజూరు చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషిచేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, జిల్లా మంత్రి హరీష్ రావు లకు జిల్లా ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ తెలిపారు. సోమవారం సంగారెడ్డిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో సంగారెడ్డిలో మెడికల్ కళాశాల కొరకు మంత్రి హరీష్ రావు ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ కు వినతిపత్రం అందజేయడం జరిగిందని, 2018లో ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం కేసీఆర్ మెడికల్ కళాశాల కొరకు హామీఇచ్చారని, అందులో భాగంగానే మెడికల్ కళాశాల మంజూరై నిర్మాణం పూర్తిఅయిందని మంగళవారం ప్రారంభోత్సవం జరగనుందని అన్నారు. ఎన్నో రోజులు కృషి ఫలితం, జిల్లాకు మెడికల్ కళాశాల దక్కిందని అన్నారు. ప్రారంభోత్సవానికి వచ్చే మంత్రి హరీష్ రావు కు కంది నుండి బైక్ ర్యాలీతో స్వాగతం పలకడం జరుగుతుందని, సమావేశంలో జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరుకానున్నారని అన్నారు. విలేకరులు సమావేశంలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌తో పాటు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, సిడిసి చైర్మన్ బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ విష్ణు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సేవారత్న నేషనల్ అవార్డు అందుకున్న శివరామకృష్ణ

**హత్నూర, కొండాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:** హత్నూర మండలం శేర్‌ఖాన్‌పల్లి గ్రామానికి చెందిన కె శివరామ కృష్ణ సేవారత్న నేషనల్ అవార్డును అందుకున్నారు. ఆదివారం న్యూఢిల్లిలో జరిగిన ఆలిండియా బహుజన్ రైటర్స్ మూడవ నేషనల్ కాన్ఫారెన్స్‌లో ఈ అవార్డును అందజేశారు. బహుజన సహిత్య అకడామి ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమ కారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు అవార్డును అందజేస్తారని అందులో భాగంగానే తాను చేసిన సేవ కార్యక్రమాలను గుర్తుగా సేవ రత్న అవార్డు అందిందని, ఎమ్మార్పీఎస్ యువసేన సంగారెడ్డి జిల్లా కన్వీనర్ రామకృష్ణ పేర్కొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలకు మహాత్మాజ్యోతి బాపూలే పేరు నామకరణం చేయాలి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 14, ప్రభాతవార్త:** మెడికల్ కళాశాలకు ప్రభుత్వం మహాత్మాజ్యోతి బాపూలే పేరు నామకరణం చేయాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ కు ముప్పారం ప్రకాష్, బంగారు కృష్ణ తో కలసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముప్పారం ప్రకాష్ మాట్లాడుతూ విద్యావేత్త, సంగ సంస్కార్త బాలికల విద్య అభివృద్ధి కోసం తన దేశంలోనే మొదటి పాఠశాల ఏర్పాటు చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. మెడికల్ కళశాలకు మహాత్మాజ్యోతి బాపూలే పేఉను నామకరణం చేయడం వల్ల మహనీయుడు జీవిత చరత్రను భవిష్యత్తు తరాలు తెలుసుకునే అవకాశం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్పు కళామండాలి నర్సింలు, వినోద్, అనుముల రాంచందర్, కిషోర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, కరుణాకర్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బీరంగూడ-కిష్టారెడ్డిపేట ప్రధాన రహదారిపై నాలుగు కూడళ్ళ ఏర్పాటు

**-పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి**

**సంగారెడ్డి, నవంబర్ 14, ప్రభాతవార్త:** 57కోట్ల రూపాయలతో బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట ఔటర్ రింగ్‌రోడ్డు వరకు నిర్మించిన 100ఫీట్ల రహదారిలో నాలుగు ప్రధాన కూడళ్ళు ఏర్పాటు చేస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు, సోమవారం సాయంత్రం ప్రజాప్రతినిధులు, హెచ్ఎండిఏ అధికారులతో కలిసి రహదారిని పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న కూడళ్ళల్లో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. 18కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అనుసంధాన రహదారులు పూర్తయిన వెంటనే ప్రధాన రహదారిని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ జడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, ఎంపిపి దేవానందం, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటి చైర్మన్ తులసిరెడ్డి, హెచ్ఎండిఏడి దీపక్, కాంట్రాక్టర్ దామోదర్‌నాయుడు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేజి టు పిజి వరకు ఉచిత విద్య

**ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**
**-ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**

**పటాన్‌చెరువు, నవంబరు 14, ప్రభాతవార్త:** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని గుర్తించిన తెలంగాణ సిఎం చంద్రశేఖర్‌రావు కేటి టు పిజి వరకు ఉచిత విద్యను అందిస్తున్నారని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం బాలల దినోత్సవాన్ని పురష్కరించుకుని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ పందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలన్నారు.కార్యక్రమంలో పాఠశాలలో విద్యను ఆర్జించి అమెరికాలో స్థిరపడిన ఎన్ఆర్ఐలు ఆనంద్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, పటాన్‌చెరువు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మండల విద్యాధికారి రాథోడ్, మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు, ప్రతాప్‌గౌడ్ పాల్గొన్నారు.



చిన్నారులతో కలిసి బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

### మనూర్‌లో..

**మనూర్, నవంబరు 14, ప్రభాతవార్త:** శెల్గిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వస్త్ర వ్యాపారులు బాలల దినోత్సవాన్ని పురష్కరించుకుని బ్యాగులు అందచేసి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న సుమారు వంద మంది విద్యార్థులకు జోగిపేటలో వస్త్ర వ్యాపారం చేస్తున్న శ్రీ సంగమేశ్వర వీరభద్ర క్లాత్ మర్చంట్, వీర భద్ర మ్యాచింగ్ సెంటర్, మహాలక్ష్మి మ్యాచింగ్ సెంటర్‌ల నిర్వాహకులు పి సంగమేశ్వర్, జి వెంకటేశ్, పి ప్రభాకర్, ఎన్ ప్రభాకర్‌లు విద్యార్థులకు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బాలల దినోత్సవ కార్యక్రమంలో బ్యాగులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత, ఉపాధ్యాయులు మంజుల దేవి, నర్సప్ప, జ్యోగి, అంజయ్య, సాయిబాబా, నీరజ, విద్యార్థులు పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

### నాగలగిద్దలో..

**నాగల్‌గిద్ద, నవంబరు 14, ప్రభాతవార్త:** భారత దేశ ప్రథమ ప్రధాన మంత్రి చాచా నెహ్రూ జయంతిని పురష్కరించుకుని సోమవారం మండలంలోని ఆయా పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని విద్యార్థులు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. నాగల్‌గిద్దలోని ప్రాథమిక పాఠశాలలో నెహ్రూ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహిచి నివాళులు అర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్వేత, భవాని, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

### న్యాల్‌కల్‌లో..

**న్యాల్‌కల్, నవంబరు 14, ప్రభాతవార్త:** భారత దేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురష్కరించుకుని నిర్వహించే బాలల దినోత్సవాన్ని సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా పాఠశాలల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నెహ్రూ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు సచ్చిదానందరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాము, రవీందర్, సంగీత, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

### మనూర్‌లో..

**మనూర్, నవంబరు 14, ప్రభాతవార్త:** మంలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చాచా నెహ్రూ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఉసిరికపల్లి, ధన్వార్ పాఠశాలల్లో ఎస్‌బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురష్క రించుకుని విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అం దచేశారు. పాఠశాల ఉపాధ్యాయులు రాజు, త్రివేణి, కవిత, భవిష్య భారత్ సిబ్బంది చంద్రకళ, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

### జిన్నారంలో..

**సంగారెడ్డి, నవంబరు 14, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపల్ పరిధిలో చాచా నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బొల్లారం మున్సిపాలిటీకి చెందిన టిఆర్ఎస్ యువ నాయకులు ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి చిన్నారులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు నాయకులు చాకెట్లు, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో చిన్నారులు హితిక్ష, రెహాన్స్ రెడ్డి, అర్జున్, హన్విక తదితరులు పాల్గొన్నారు.

### ఝురాసంగంలో..

**ఝురాసంగం, నవంబరు 14, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో సోమవారం బాలల దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపులే బిసి బాలికల పాఠశాలలో విద్యార్థులు అందంగా తయారయి ఆలపించిన పాటలు, చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సదాశివపేటలో..

**సదాశివపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:** ప్రపంచ బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సదాశివపేట 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి రాజు విద్యార్థులందరికి కానుకలు అందజేశారు. సోమవారం పట్టణంలోని 7వ వార్డులో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థులకు ఉచితంగా స్కూల్ షూ, సాక్స్‌లను అందజేసి పులిమామిడి రాజు తన ఉదరత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంజయ్య, పిఎంఆర్ యువసేన సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు షూ, సాక్సులు అందజేస్తున్న దృశ్యం



నెహ్రూకి నివాళులు అర్పిస్తున్న చిన్నారుల దృశ్యం



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న దాతల దృశ్యం



నాగలగిద్ద పాఠశాలలో నెహ్రూకు నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల దృశ్యం



ఉసిరికపల్లిలో బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థుల దృశ్యం

# సేద్యం చేసుకుంటున్న భూములను లాగుకుంటున్న ప్రభుత్వం

**-పోలీసుల మొహరింపుతో భయాందోళనలో రైతులు**
**-న్యాయం చేయాలని ప్రజాప్రతినిధులకు రైతుల వినతి**

**సంగారెడ్డి, నవంబరు 14, ప్రభాతవార్త:** గత మూడు తరాలుగా సేద్యం చేసుకుంటూ పంటలను సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న రైతులపై ప్రభుత్వం కనెర్ర చేస్తోంది. గత ప్రభుత్వం అందచేసిన భూమిని ఈ ప్రభుత్వం లాగేసుకునేందుకు కుట్రలు పన్నడంతో రైతులు ఆందోళన చెందుతున్న సంఘటన సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... గ్రామంలోని సర్వే నంబర్1లో 421ఎకరాలు ఉండగా 2వందల ఎకరాల వరకు అటవీ శాఖ గెజిట్‌లోకి రాగా మిగిలిన 121 ఎకరాల భూమి రైతుల పేరిట అసైన్డ్ భూమిగా ఉంది. సదరు భూమిని గత కాంగ్రెస్ ప్రభుత్వం అందచేసింది. నాటి నుంచి సదరు భూమిని దున్నుకుంటూ పంటలను సాగుచేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. వందల ఎకరాల్లో ఉన్న భూమిపై టిఆర్ఎస్ ప్రభుత్వం కన్ను పడటంతో రైతులకు కష్టాలు మొదలయ్యాయి. సదరు భూమిపై రైతులు ఓ రకంగా వివరిస్తుండగా రెవిన్యూ అధికారులు మరో రకంగా వివరణలు ఇస్తున్నారు. ఫారెస్టు భూమి, రైతులకు అసైన్డ్‌చేసిన భూమి కాకుండా మిగులుగా ఉన్న 54 ఎకరాల భూమిని టిఎస్ఐసి వారికి కేటాయించామని, సదరు భూమిలో పట్టాలు ఇవ్వలేదని, రైతులు కబ్జాలో లేరని, కాస్తులో కాని లేరని రెవిన్యూ వారు పేర్కొంటుండగా తాము కబ్జాలో ఉన్న భూమినే టీఎస్ఐసికి కేటాయించారని 21మంది రైతులు వాపోతున్నారు. టిఎస్ఐసికి రైతులు భూములు కేటాయిస్తే నష్ట పరిహారంగా ఎకరానికి 6వందల గజాల స్థలం ఇప్పిస్తామని రెవిన్యూ అధికారులు హామి చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు రెవిన్యూ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఊ సంస్థకు టిఎస్ఐసి ద్వార భూమిలోని ఎత్తుపల్లాలను చదును చేయడానికి సోమవారం వందల సంఖ్యలో పోలీసుల బలగాలతో మోహరింపచేసి తమను భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రభుత్వం తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అండగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు, నాయకులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో రైతులు వారిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా రైతు ప్రభుత్వంగా చెబుకుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని ఆశిద్దాం...



మోహరించిన పోలీసు బలగాల దృశ్యం



ఆందోళన చేస్తున్న రైతుల దృశ్యం

## అంబేడ్కర్ జెండాను అవమానపరించిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలి

**కంగ్టి, నవంబర్ 14, ప్రభాతవార్త:** డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ జెండాను అవమానపరిచిన అగ్రకుల పెత్తందారులను కఠినంగా శిక్షించాలని, వారిని వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ రాష్ట ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం, బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి బీమన్న, లంబాడాకుల సంఘం తాలూకా అధ్యక్షులు కాన్సిరాం డిమాండ్ చేశారు. ఎన్కేమూరి గ్రామం నుండి కంగ్టి మండల కేంద్రం వరకు దళితుల ఆత్మగౌరవ పాదయాత్ర కొనసాగింది. దళితులు కదం తొక్కారు. కంగ్టి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేయడం జరిగింది. దళితులు పెద్ద ఎత్తున పాల్గొని దండుగట్టి కదం తొక్కినారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ ఎన్కేమూరి గ్రామంలో అక్టోబర్ 5న తేదీన గ్రామంలోని కొంతమంది అగ్రకుల పెత్తందారులు అంబేడ్కర్ జెండాను అవమానించారు. అంబేడ్కర్ జెండాను అవమానించిన వాళ్లలను వదలి బాధిత దళితులపైన అక్రమ కేసులు పెడతారా...? అని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపచం మేధావి అంబేడ్కర్ ఫోటోతో ఉన్న జెండాను కొంతమంది అగ్రకుల పెత్తందార్లు అవమానించిన ఘటన తెలిసిందే అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసుల విచారణ పేరుతో కాలయాపన చేస్తూన్నారని అన్నారు. ఘటన జరిగిన నెల రోజులు దాటినా పెత్తందారులను ఇప్పటిరకు అరెస్టు చేయకపోవడం దారుణమని అన్నారు. అంబేడ్కర్ జెండాను తొలగించి జెండాను కిందవేసి అవమానిస్తున్నప్పుడు అక్కడున్న దళితులు ఎందుకు ఇలా చేస్తున్నారని పెత్తందారులను ప్రశ్నించినందుకు 8 మంది దళితులపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయని ఆయన ఆరోపించారు. గ్రామంలోని అన్ని కులాల, వర్గాలవారు ఏకమై ఈ మత చిచ్చుపెట్టిన వాళ్లను తరిమికోట్టాలని అన్నారు. వారం రోజుల్లో దళితులకు న్యాయం జరగకపోతే భవిష్యత్ కార్యక్రమం ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యఓలు కోటరి నరసింహులు, దళిత సీనియర్ నాయకులు, గాజులపాడ్ సంతోష్ కుమార్, బీఎస్పీ నాయకులు జీవన్, విజయరావు, రాజు, అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు భీమసేన, కెవిపిఎస్ నాయకులు ప్రవీణ్, గణపతి, పొట్టి ప్రవీణ్, శంకర్, రాహుల్, అరుణ్, దళిత సంఘాల నాయకులు, ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దివ్యాంగులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, నవంబరు 14, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం శాసన సభ్యులు దివ్యాంగులకు చెక్కులు పంపిణి చేశారు. స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి సేవా పథకంలో భాగంగా 4గురు దివ్యాంగులకు పునరావాస ఆర్థిక సహాయం పథకంలో ఒకొక్కరికి 50వేల రూపాయల చొప్పున 2లక్షలను పంపిణి చేశారు. కార్యక్రమంలో కోహీర్, మొగుడంపల్లి, ఝురాసంగం మండలాల ఎంపిడిఓలు, సిడిపిఓ, సూపర్‌వైజర్లు, సీనియర్ అసిస్టెంట్, నాయకులు పాల్గొన్నారు.

## ఎన్కపల్లిలో మురికికాల్వల నిర్మాణానికి శ్రీకారం

**రాయికోడ్, నవంబరు 14, ప్రభాతవార్త:** మండలంలోని ఔరంగానర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ఎన్కపల్లి గ్రామంలో సోమవారం మురుగుకాల్వల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మండల జడ్పీటిసి సభ్యులు మల్లికార్జున్ పాటిల్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండు నాగార్జున, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు మధుకర్, పంచాయితీ సభ్యులు యువరాజ్, నాగరాజు, నాయకులు వీరేందర్ పాటిల్, ఇస్మాయిల్, ప్రశాంత్, గోపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రహారిగోడ నిర్మాణానికి శ్రీకారం

**జహీరాబాద్ (కోహీర్), నవంబరు 14, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణంలోని లాలకుంట మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ సమాదుల తోటకు ప్రహారి గోడ నిర్మాణానికి సోమవారం జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు శంకుస్థాపన చేశారు. 10లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో నిర్మించిన నున్న ప్రహారిగోడ నిర్మాణ కార్యక్రమాన్ని ఎంపిటిసి-4 అనిత సంపత్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు రామకృష్ణ బంటు, నర్సింలు యాదవ్, జావీద్, రవికిరణ్, రమేష్, నర్సింలు, సంగారెడ్డి, రాచయ్య, ఇస్టేకార్, సవ్వాద్, హన్నన్ జావిద్, కలీం, సుభాష్‌రెడ్డి, ఇబ్రాయిల్ బాబి, సాయిలు, సందీప్, అస్లం, జలీల్, అఖిల్, దినకర్, సమ్రుది, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరునికి పూజలు చేసిన పృధ్వీరాజ్ దంపతులు

**సదాశివపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎటిగడ్డ సంఘంలోని త్రివేణి సంగమం, సంగమేశ్వర దేవాలయంలో సోమవారం తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృధ్వీరాజ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంటలు బాగా పండి రైతులను రాజులుగా అయ్యే విధంగా ఆశీర్వదించాలని భగవంతున్ని వేడుకున్నారన్నారు.ఈ పూజలో పాల్గొన్న వారు పరమేశ్వర్, శంబుస్వామి, మాజీ కౌన్సిలర్, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాంప్రసాద్**

**సంగారెడ్డి, నవంబర్ 14, ప్రభాతవార్త:** విద్యార్థులు లక్ష్మాలనను నిర్దేశించుకోవాలని, వాటిని సాధించడానికి కష్టపడాలని వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాంప్రసాద్ అన్నారు. సోమవారం రామచంద్రాపురం మండ లం వెలిమెల తెలంగాణ మోడాల్ స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపల్ ఎ రాంప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తు కోసం లక్ష్మాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. పిల్లలే దేశ భవిష్యత్తు, కాబట్టి దేశాభివృద్ధిలో వారిదే కీలకపాత్ర అన్నారు.

## వేర్వేరు మండలాల్లో ఇద్దరు సర్పంచుల మృతి

**నాగల్‌గిద్ద, నవంబరు 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిషన్ నాయక్ తండా గ్రామ సర్పంచ్‌గా సేవలందిస్తున్న రాథోడ్ దేవుల భాయ్ అనారోగ్యంతో అనంత లోకాలకు చేరిపోయారు. గ్రామస్థుల, కుటుంబ సభ్యులు కథనం ప్రకారం గ్రామ సర్పంచ్ రాథోడ్ దేవుల బాయ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో అవస్థలు పడుతున్నారు. సోమవారం సర్పంచ్ తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. రాథోడ్ దేవుల బాయ్ మండల జడ్పీటిసి సభ్యులుగా విధులు నిర్వహిస్తున్న రాజ్ రాథోడ్‌కు మాతృమూర్తి. దేవులబాయ్ మృతి చెందినట్లు తెలసుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు జడ్పీటిసి సభ్యులు రాజ్ రాథోడ్‌ను పరామర్శించారు.

### మండలంలోని జంబిగి గ్రామ సర్పంచ్

**రాయికోడ్, నవంబరు 14, ప్రభాతవార్త:** మండలంలోని జంబిగి గ్రామ సర్పంచ్ పార్వతీ మృతి గ్రామానికి తీరని లోటని ప్రజాప్రతినిధులు, నాయకులు విచారం వ్యక్తం చేశారు. జంబిగి గ్రామ సర్పంచ్ పార్వతీ శనివారం రాత్రికి తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. సోమవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సంతాప సభను నిర్వహించారు. ఎంపిపి అధ్యక్షులు మమత అశోక్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు సంగమేశ్వర్‌పాటిల్ పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, నవంబరు 14, ప్రభాతవార్త:** మండలంలోని తాట్‌పల్లి గ్రామానికి చెందిన పి వైజ్యనాథ్ కుటుంబానికి కార్పోరేట్ ఆస్పత్రిలో చికిత్స అందుకునేందుకు సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేశారు. వైద్యనాథ్ ఆనారోగ్యంతో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకునన ఎమ్మెల్యే బాధితుడు వైద్య అందుకునేందుకు 31 వేల రూపాయల చెక్కును అందచేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకలు పద్మజ తదితరులు ఉన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు



పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

**అల్లాదుర్గం, నవంబర్ 14, ప్రభాతవార్త:** నేటి బాలలే రేపటి పౌరులని అల్లాదుర్గం జెడ్పిహెచ్ఎస్ బాలుర ఇంఛార్జ ప్రధానోపాధ్యాయులు బి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రమైన అల్లాదుర్గం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో భారతదేశ మొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నెహ్రు పుట్టినరోజు నవంబర్ 14 సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడి అశోక్, ఎం నరేందర్ గౌడ్, బి శ్రీనివాస్ రావు, వై సంధ్యారాణి, పాఠశాల విద్యార్థి, విద్యార్థులు, మండల క్రీడశ్రీ నర్సింలు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఘనంగా బాలల దినోత్సవం

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 14, ప్రభాతవార్త:** బాలల దినోత్సవాన్ని సంగారెడ్డిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని నెహ్రు చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా పాఠశాలలో విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సెయింట్ ఆంథోనిస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కరుణాకరరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ అరుణారెడ్డి, ఏవో జయబాలరెడ్డి, డైరెక్టర్ విజయ్ కుమార్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిరెడ్డి, భోదన సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.